నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

ఆదివారం 15, అక్టోబర్ 2023 — పేజీలు: 04




వర్గీకరణ కోసం తీర్మానం చేసి కేంద్రానికి పంపిన తెలంగాణ ప్రభుత్వం..

2

## సంబురంగా ఆరంభమైన

# పూల పండుగ

### ఆటపాటలతో సందడి చేసిన మహిళలు



తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్)-అక్టోబర్ 14:

**తెలంగాణ సంస్కృతి,** సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ. ఆడపడుచులందరూ సంబరంగా జరుపుకునే వేడుక బతుకమ్మ. ప్రకృతిని ఆరాధిస్తూ, అనుబంధాలను గుర్తుచేస్తూ సాగే పూల ఉత్సవం బతుకమ్మ. తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని చాటి చెప్పే కమనీయ దృశ్యం బతుకమ్మ. తెలంగాణాకే ప్రత్యేకమై, విశ్వ వ్యాప్తంగా గుర్తింపు పొందిన బతుకమ్మ వేడుకలు నేటి నుండి ప్రారంభం అయ్యాయి. బతుకమ్మ వేడుకలను తొమ్మిది రోజుల పాటు తెలంగాణ వ్యాప్తంగా అత్యంత ఘనంగా జరుపుకుంటారు. బతుకమ్మ సంబరాలు పితృ అమావాస్యనాడు ప్రారంభమై తొమ్మిది రోజులపాటు సాగుతాయి. ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమై ఈ సంబరాలు సద్దుల బతుకమ్మతో ముగుస్తాయి. ఈ తొమ్మిది రోజులపాటు మహిళలు ప్రకృతిలో దొరికే రకరకాల పూలతో బతుకమ్మలను పేర్చి, ఆడి పాడి, అత్యంత భక్తిశ్రద్ధలతో గౌరీదేవిని పూజించి, అందరూ సుఖశాంతులతో సుభిక్షంగా ఉండాలని కోరుకుంటారు.

ఆశ్వయుజ అమావాస్య అయిన పితృ అమావాస్య నాడు ఎంగిలిపూల బతుకమ్మతో పండుగ తొలిరోజు ఎంగిలిపూల మిగతా 2లో..



## కేసీఆర్.. నీ కుటుంబం

# బాగుంటే చాలా?

- విద్యార్థుల ప్రాణాలు కాపాడడంలో పూర్తిగా విఫలం
- నిరుద్యోగి ప్రవలికది ఆత్మహత్య కాదు.. ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే
- దొంగ, దొరని తరిమికొట్టే రోజులు దగ్గరపడ్డాయి
- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

2

## ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

# గెలుపు కోసం కృషిచేస్తా

- నా రాజకీయ ప్రస్థానం ఇప్పటివరకు సంతోషంగా గడిచింది
- పార్టీ వీడుతున్నట్లు అసత్యపు ప్రచారాలు మానుకోవాలి
- రైతు సమన్వయ కమిటీ జిల్లా అధ్యక్షుడు పోకల మనోహర్ వెల్లడి



2వ పేజీలో..

# సంబురంగా ఆరంభమైన పూల పండుగ

(మొదటిపేజీ తరువాయి..)

బతుకమ్మ నాడు మహిళలు చక్కగా ముస్తాబై, గునుగు, తంగేడు,బంతి పూలు,చామంతి పూలు,కట్ల, మొల్ల, సీత జడలు, రుద్రాక్ష, మందార, పారిజాతం, కమలం, తామర, గన్నేరు వంటి రకరకాల పూలతో బతుకమ్మలను పేర్చి తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా పాటలు పాడుతూ ఎంగిలిపూల బతుకమ్మతో బతుకమ్మకు స్వాగతం పలుకుతారు.



తెలంగాణ గ్రామీణ జీవన విధానాన్ని ప్రతిబింబించేలా ఉండే జానపద గీతాలతో బతుకమ్మ పండుగను జరుపుకోవడం విశేషం. ఎంగిలిపూల బతుకమ్మగా మొదటి రోజు ఉదయం తెలంగాణ రాష్ట్రంలోని మహిళలందరూ అత్యంత భక్తి శ్రద్ధలతో బతుకమ్మలను పేర్చి పూజిస్తారు. తొలిరోజు అమ్మవారికి నైవేద్యంగా నువ్వులు,పెసరా పప్పు, చెక్కర,బెల్లం కలిపి ప్రసాదం తయారు చేస్తారు. ఇంట్లో ముందుగా బతుకమ్మను పూజిస్తారు. సాయంత్రం తొర్రూర్ పెద్ద చెరువు సమీపంలో, చెరువుల వద్ద మహిళలంతా గుమికూడి సమిష్టిగా బతుకమ్మ వేడుకలు జరుపుకుంటారు. బతుకమ్మ తయారీ కోసం ఒక రోజు ముందే పూలను సేకరించి అలా నిద్ర చేసిన పూలతో బతుకమ్మను పేర్చడం వల్ల ఎంగిలిపూల బతుకమ్మ అని పిలుస్తారని పెద్దలు చెబుతారు. కొన్ని ప్రాంతాలలో తిన్న తర్వాత బతుకమ్మను





పేరుస్తారు. కాబట్టి ఎంగిలి పూల బతుకమ్మ అని పేరు వచ్చినట్టుగా చెప్తారు. ఏది ఏమైనా బతుకమ్మ ఓ కమనీయ పూల సంబరం.. తెలంగాణాకే తలమానికమైన వైభవం.

# ఎమ్మెల్యే గువ్వల బాలరాజు గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తా

**ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)–చారగొండ వెంకటేష్ అక్టోబర్ 14:**

అచ్చంపేట ప్రభుత్వ విప్పు, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు గెలుపు కోసం అహర్నిశలు కష్టపడతానని బిఆర్ఎస్ పార్టీ గెలుపు తమ ఏకైక లక్ష్యం అని జిల్లా రైతు సమన్వయ కమిటీ నాయకులు పోకల మనోహర్ అన్నాడు. నియోజకవర్గంలో కొంతమంది నాపై తప్పుడు ప్రచారాలు చేస్తూ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్నడం అవాస్తవమని శనివారం తన స్వగృహంలో విలేకరుల సమావేశంలో తెలిపారు. ఇప్పటివరకు రాజకీయంగా పేరు ప్రతిష్టలు సంపాదించుకున్న నన్ను అనవసరంగా ఇతర పార్టీలోకి చేరుతున్నారని, అట్టి విషయాలను తీవ్రంగా ఖండిస్తున్నాను ఈ సందర్భంగా తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అన్ని వర్గాల ప్రజలకు సమపాలంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న కేసీఆర్ లాంటి నాయకుడు మరెక్కడ చూడలేదన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే గువ్వల బాలరాజు హాయంలో పల్లె పల్లె ప్రగతి పథంలో నడిపిస్తూ ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న నాయకుడి వైపు ఉండి తీరుతామన్నారు. నాపై ఎవరైనా తప్పుడు ప్రచారాలు చేస్తే వారి పై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా హెచ్చరించారు. రాజకీయంగా పరువు ప్రతిష్టలతో అచ్చంపేట నియోజకవర్గంలో ప్రత్యేక గుర్తింపు సాధించుకున్న నన్ను ప్రతిపక్ష నాయకులు ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేయడం సబబు కాదన్నారు. ఏది ఏమైనా నా లక్ష్యం, దెయం ముందు చూపు అన్ని టిఆర్ఎస్ పార్టీ వైపే ప్రయనిస్తానని గుర్తు చేశారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహా అన్నదానం



**తార్నాక, (నేటి ఫోకస్‌న్యూస్)–అక్టోబర్ 14:**

ఆర్యవైశ్య సంఘం లాలాపేట ఆధ్వర్యంలో అమావాస్య సందర్భంగా లాలాపేటలోని మహా అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఎనిశెట్టి కృష్ణ ప్రధాన కార్యదర్శి ఏనుగందుల లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రతి అమావాస్య రోజున సుమారుగా 500 నుండి 1000 మందికి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహా అన్నదానం చేయడం ఆ పరమశివుడు మాకు ఇచ్చిన పూర్వజన్మ సుకృతంగా భావిస్తూ అదేవిధంగా అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని సందర్భంగా మాట్లాడారు అంతేకాకుండా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అనేక సేవ కార్యక్రమాలు చేపట్టడం



జరుగుతుందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు నేతి రాములు గుప్తా కోశాధికారి ఇంగువెంకటేశం ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# వర్గీకరణ కోసం తీర్మానం చేసి కేంద్రానికి పంపిన తెలంగాణ ప్రభుత్వం

**ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి**
**(నేటి ఫోకస్‌న్యూస్)–చారకొండ వెంకటేష్ అక్టోబర్ 14:**

నాగర్ కర్నూలు జిల్లా ఎస్సీ వర్గీకరణ కోసం కేంద్రం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేసి పంపించినట్లు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు తెలిపారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ తలపెట్టిన మహా పాదయాత్రకు నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనా ర్దన్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు లు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాప కుడు మందకృష్ణ మాదిగకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నుండి తరలివచ్చిన మాదిగ ఉద్యోగస్తులకు మాదిగ ఉపకులాల ఉద్యోగస్తులకు ప్రత్యేకమైనటువంటి ధన్యవాదాలు తెలుపుకుంటున్నట్లు వివరించారు. అదే మాదిరిగా ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ కలిసికట్టుగా ఈ మహా పాదయాత్రను విజయవంతం చేయడమనేది కచ్చితంగా జాతికి మేలు చేకూరుతుందని నేను విశ్వసిస్తున్నట్లు తెలిపారు. నేను మీతో ఇప్పుడు కలిసి నడవడానికి కూడా మేము సిద్ధమన్నరు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

# కేసీఆర్.. నీ కుటుంబం బాగుంటే చాలా?

**ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి**
**(నేటి ఫోకస్‌న్యూస్) చారగొండ వెంకటేష్ అక్టోబర్ 14:**

సీఎం కెసిఆర్ ఒక్క నీ కుటుంబం అన్ని విధాలుగా బాగుపడితే చాలు, తెలంగాణా రాష్ట్రంలో చదువు కుంటున్న విద్యార్థుల విలువైన ప్రాణాలు పోతున్నాయని నాగర్ కర్నూలు జిల్లా డిసిసి అధ్యక్షుడు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. ఆయన జిల్లా కేంద్రంలోని విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్‌లోని అశోక్ నగర్ పరిధిలో హాస్టల్‌లో ఉంటూ ప్రభుత్వ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న 25 ఏళ్ల విద్యార్థిని ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరమన్నరు. మనం తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసుకుంది నీళ్లు ,నిధులు, నియామకాల కోసమన్నరు.నవంబర్, డిసెంబర్లో ఎన్నికల కోడ్ ఉంటుందని తెలిసినా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నియామక పరీక్షల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిందని మాజీ ఎమ్మెల్యే ఆరోపించారు. .పోటీ పరీక్షల వాయిదాకు సీఎం కేసీఆర్ వైఖరే కారణమని పేర్కొన్నారు. పరీక్షలు నిర్వహించకూడదనే దురుద్దేశంతోనే బిఆర్ఎస్ ప్రభుత్వం కోడ్ వస్తుందని తెలిసి గ్రూప్–1 రద్దు, గ్రూప్–2, డీఎస్సీ క్యాలెండర్ విడుదల చేశారని పేర్కొన్నారు. నిజంగా కేసీఆర్ కు నిరుద్యోగులపై చిత్తశుద్ధి ఉంటే ఈ ఏడాది జనవరిలోనే గ్రూప్–1 రద్దు, గ్రూప్–2, డీఎస్సీ లకు నోటిఫికేషన్లు ఇచ్చేవారని తెలిపారు. ఓ నియంత కేసిఆర్ మి కుటుంబం బాగుంటే సరిపోదు ఇలా వందలాది విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నా నీకు రోజులు దగ్గర పడ్డాయి బిడ్డ అంటు హెచ్చరించారు.

ఓ నిరుద్యోగ అక్క చెల్లి అన్న తమ్ములరా ఆధైర్య పడొద్దు, తొందర పాటు నిర్ణయాలు వద్దు వచ్చేది మన కాంగ్రెస్ ప్రభుత్వమే మన నియామకాలు మనమే చేసుకుందాం ఈ దొంగ దొర నీ తరిమి కొట్టుదం అన్నారు. ప్రాణం పెట్టి చదివారు, చివరికి బలవంతంగా వాళ్ల ప్రాణాలు తీసుకునేలా చేస్తున్నరన్నారు. స్వరాష్ట్రం సాధించి 9 సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ ఆగని నిరుద్యో గుల ఆత్మ బలిదానాలు, అసమర్థ ప్రభుత్వం ఉంటే ఇదే జరుగుతుందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా మనస్థాపం చెంది చెల్లి ప్రవళిక ఆత్మహత్య చేసుకోవడం దురదృష్టకరమన్నారు, నిరుద్యోగ యువత ఆత్మహత్యలు చేసుకోవద్దని, నిరుద్యోగలతో చెలగాటమాడుతున్న బిఆర్ఎస్ పై తెలంగాణ ఉద్యమ పోరాట స్ఫూర్తితో పోరాడదామన్నారు. యువత అధైర్య పడవద్దని వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూలు జిల్లా మహిళా అధ్యక్షురాలు తాడూరు జడ్పిటిసి మందడి రోహిణి గోవర్ధన్ రెడ్డి, జిల్లా ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు తైలి శ్రీనివాసులు, మైనార్టీ అధ్యక్షుడు ఎండి అబీబ్ రెహ్మాన్, యూత్ అధ్యక్షుడు కొణిదల రాము, అద్వకేట్ కొయ్యల శ్రీనివాసులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ‘శ్రీ రైజింగ్’లో ఘనంగా బతుకమ్మ సంబరాలు





**మెదక్, (నేటి ఫోకస్‌న్యూస్) - బామిని రఘుపతి-అక్టోబర్ 14:**

సంగారెడ్డి జిల్లా సదాసిపేట పట్టణము గురునగర్ కాలనీ శ్రీ రేసింగ్ కిట్ స్కూల్ బతుకమ్మ సంబరాలు. మన సంస్కృతి సంప్రదాయాలు వారసత్వ వారధి ప్రకృతిని అనుసరిస్తు దక్షిణాపథ ప్రజల ఔన్యత్య సారధి అయిన బతుకమ్మ ఉత్సవాలను శ్రీ శోభకృత నామ సంవత్సరం భాద్రపద మాస బహుళపక్ష చతుర్దశి రోజున (శుక్రవారం రోజున) శ్రీ రైజింగ్ పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించ బడినది. నవరాత్రి ఉత్సవాలు ముందు జరుపబడును బతుకమ్మ వేడుకల సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీమతి స్వాతి మాట్లాడుతు మహాలయ అమావాస్య మొదలు ఆశ్వయుజ అష్టమిలో ముగిసే ఈ పండుగ, గుర్తింపు యొక్క ప్రత్యేక చిహ్నం మరియు సప్త ఉపరితల సుగంధ పుష్పాల వలయాలు మరియు అగ్రభాగాన ఉంచబడిన పసుపు గౌరీ మాత చుట్టు మాతృ మూర్తులు, ఆట- పాటలు వారి కుటుంబ వ్యవస్థకు భవ్య వెలుగులు ప్రసాదించమని కోరారు.

పాఠశాల కరస్పాండెంట్ శ్రీమతి హైమావతి గారు మాట్లాడుతు జీవన గమనంలో ప్రకృతిని పూజించే పండుగ పాటలు, పదాలు, కీర్తనలు, తత్వాలు, దరువులు, జావళీలు ఏలపాటలు పాడినట్లు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబింపజేస్తు విద్యార్థులకు నవ్య వెలుగులు ప్రసారం చేయాలి అని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఫోకస్ టీవీ ప్రతినిధితో వారు మమేకమమై శ్రీ రైజింగ్ కిడ్స్ పాఠశాల అందించబడే విద్యా సరళ మైనది, బహుముఖ మైనది బహు శాస్త్ర స్థాయిలో ఆటలు ఆధారిత కార్యక్రమాలతో ప్రతిపాదికతో కూడుకున్నదని శ్రీ రఘుపతి గారు ఆనందం వ్యక్తం చేసారు. ఇట్టి ప్రోగ్రామ్‌లో పాఠశాల మాతృ అధ్యాపికలు, మాతృమూర్తి, పెద్దలు, తల్లితండ్రులు మరియు, లాక్షిణికులు పాలుగోని ఆచాల గోపాలాన్ని అలరించాలని నృత్యరీతులను వారి ప్రతిభా పాటలను ప్రశంసించారు.

## ఆర్‌సీఓను విధులు నుంచి తక్షణమే తొలగించాలి

- గురుకుల పాఠశాలలో వరుస సంఘటనలకు ఆర్‌సీఓ పూర్తి బాధ్యత వహించాలి
- పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రుల డిమాండ్స్..





**ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్) -చారకొండ వెంకటేష్ అక్టోబర్ 14:**

గురుకుల పాఠశాలలో విద్యార్థుల క్రమశిక్షణ, వారి స్థితిగతుల గురించి తెలియని ఆర్ సి ఓ వనజను తక్షణమే విధుల నుండి తొలగించాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. అచ్చంపేట, కల్వకుర్తి నియోజకవర్గం లో ఉన్న రెసిడెన్షియల్ లలో వరుస సంఘటనలు చోటు చోటు చేసుకుంటున్నప్పటికీ ఆర్‌సిఓ వనజ ఉపాధ్యాయుల గ్రూపు తగాదా లు పెడుతుండడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించవలసిన ఉపాధ్యాయుల పట్ల ఆర్ సి ఓ వనజ ప్రవర్తన ఏమాత్రం బాగాలేదని తక్షణమే ఉన్నతాధి కారులు స్పందించి ఆర్సిఓ వనజ విధుల నుండి తొలగించాలని వారు డిమాండ్ చేశారు. గత మూడు నెలల క్రితం మన్ననూరు గ్రామం లోని గురుకుల పాఠశాల బాలికల వసతి గృహంలో నికిత అనే విద్యార్థి ఫ్యాన్ కు ఉరివేసుకొని మృతి చెందడం జరిగింది. గత నాలుగు నెలల క్రితం లింగాల రెసిడెన్షియల్ బాలుర పాఠశాలలో ఔట్సోర్సింగ్ ఉద్యోగి మృతిచెందితే పాఠశాలలో ఉపాధ్యాయులకు మధ్య గ్రూపుతగాధలు పెట్టడం సమంజసం కాదన్నారు. అదేవిధంగా కల్వకుర్తి నియోజకవర్గం లోని జెపి నగర్ గురుకుల పాఠశాలలో ఇంటర్ విద్యార్థుల మధ్య ఘర్షణ చోటుచేసుకున్న ఆర్ సి ఓ గా ఉన్న వనిజ ఏమాత్రం పట్టించుకోకపోవడం పై పలువురు విమర్శలు వ్యక్తం చేశారు. వీటికన్నిటికీ కారణం ఆర్ సి ఓ నేనని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. తక్షణమే ఎలాంటి అనుభవం లేని ఆర్ సి ఓను విధుల నుండి బహిష్కరించాలని పలువురు డిమాండ్ చేశారు.



## ఉప్పొంగిన అభిమానం సండ్ర వెంటే మేమంతా..

- సండ్రకు అడుగడుగునా బ్రహ్మరధాలు పడుతున్న వివిధ గ్రామాల ప్రజలు

**కల్లూరు, (నేటి ఫోకస్ న్యూస్)-అక్టోబర్ 14:**

కల్లూరు మండల పరిధి ఎర్రబంజరు, బత్తులపల్లి, కప్పల బంధం, అడవి బోడే మల్లె, రాళ్ల బంజరు, లక్ష్మీపురం గ్రామాలలో శనివారం సత్తుపల్లి బిఆర్ఎస్ అభ్యర్థి, సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ఎన్నికల ప్రచారంలో భాగంగా సండ్ర వెంటే మేమంతా అంటూ, బ్యాండ్ మేళాలు, నృత్యాలు, కోలాటాలు నడుమ పూలవర్షంతో సండ్రకు మహిళలు, వృద్దులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలుకుతూ,మళ్లీ తెలంగాణ ముఖ్యమంత్రిగా కేసీఆర్, సత్తుపల్లి నియోజకవర్గానికి శాసనసభ్యులుగా సండ్ర రావాలి, మీరే కావాలంటూ, ప్రజలు జై సండ్ర, జై కేసీఆర్ అంటూ, భారీ నినాదాలు చేస్తూ, సండ్ర వెంకటవీరయ్య కు గ్రామస్తులు అడుగడుగునా బ్రహ్మరథం పడుతున్నారు. నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏ గ్రామము వెళ్లిన సండ్ర కు అదే జోరు, అదే హోరు .రోజు రోజుకు అభిమానుల్లో ఉప్పొంగుతున్న అభిమానం. అభిమానం నడుమ సండ్ర ఎన్నికల ప్రచారం ముమ్మరంగా ముందుకు దూసుకు పోతోంది అని అనడా నికి ఇది ఒక గొప్ప నిదర్శనమని చెప్పవచ్చు. అనంతరం ఆయనకు గ్రామ గ్రామాన ప్రజలు బ్రహ్మరధాలు పడుతూ, ఏ గ్రామం వెళ్ళిన అభిమానం ఆయనను ఆదరిస్తోంది.